చినుకుపడితే చిత్తడే

- ఇబ్బందుల్లో ప్రజలు
- పట్టించుకోని అధికారులు



వినాయక్‌నగర్: బింగి కల్యాణ మండపానికి వెళ్లే దారిలో గుంతలో నిలిచిన వర్షపు నీరు

నిజామాబాద్ రూరల్: చినుకుపడితే చాలు నగరంలోని పలు రహదారులు చిత్తడిగా మారుతున్నాయి. దీంతో ఆయా కాలనీల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల సమస్యలపై స్పందించాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఇటువైపు చూడక పోవడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. నగరంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న బింగి కళ్యాణ మండపం పక్కన ఉన్న రోడ్డు, హౌసింగ్ బోర్డులోని పలు ప్రాంతాలు వర్షం పడితే చాలు చిత్తడిగా మారుతున్నాయి. నగరంలో సోమవారం కురిసిన వర్షానికి రోడ్డు మొత్తం నీటితో నిండడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలువురు వాహనదారులు రహదారిపై నీరు నిండడంతో ప్రయాణించడానికి జంకుతున్నారు. ఈ ప్రాంతాల్లో బీటీ రోడ్డు వేయాలని ఆయా కాలనీ వాసులు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నగరంలోని పలు కాలనీల్లో ఇలాంటి రోడ్లు అనేకం ఉన్నాయి. అయినా అధికారులు ఇటువైపు దృష్టి సారించడం లేదు. రోడ్లపై నీరు నిలిచి ఉండడంతో ప్రాణాంతకమైన రోగాలైన మలేరియ, డెంగీ, టైఫాయిడ్ వంటి ప్రాణాంతకమైన రోగాలు వస్తాయని భయాందోళనకు గురవుతున్నారు. వర్షపు నీరు నిల్వ ఉండడంతో దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. దీంతో ప్రజలు పలు వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉంది. ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి ఆయా కాలనీల్లో నెలకొన్న మట్టి రోడ్లను బీటీ రోడ్డుగా మార్చి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొస్తాం
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని మల్లారంలో ముత్తకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన గోదాంను బుధవారం ప్రారంభించారు. అదే విధంగా రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని మళ్లీ తీసుకొస్తామని అన్నారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నాయని దుయ్యబట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఆరుగ్యారెంటీలకు రాష్ట్రప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగెట్ శేఖర్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ పైస స్వామి, సీఈవో నంబుద్రీ, పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి



డీఎస్‌వోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్‌చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్‌లో పౌరసరఫరాలశాఖ అధికారి అరవింద్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరి కోతలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇంతవరకూ కొనుగోళ్లు చేపట్టడం లేదన్నారు. ధాన్యాన్ని ఆరబెట్టుకుని రైతులు ఎదురుచూస్తున్నారని అన్నారు. దీనికి తోడు వర్షాలు కురుస్తుండటంతో పంట తడిసిపోతుందని, రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. మరో మూడురోజుల్లో కొనుగోలు ప్రక్రియ ప్రారంభమౌతుందని, ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని, కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేశామని డీఎస్‌వో అరవింద్‌రెడ్డి వారికి సూచించారు. కార్యక్రమంలో నాయకులు అగ్గు ఎర్రన్న, గంగాధర్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

జేసీఐ ఇందూర్‌కు అవార్డులు



అవార్డు అందుకుంటున్న విజయానంద్

నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో మంగళవారం రాత్రి జేసీఐ బంజారా ఆధ్వర్యంలో జరిగిన 'గోవిందం' జోన్కాన్‌లో జేసీఐ ఇందూర్ అధ్యక్షుడు మనోజ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలకు అవార్డులు అందజేశారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సెల్ఫ్ డిఫెన్స్, జేసీఐ వారోత్సవాల నిర్వహణ, పబ్లిక్ రిలేషన్స్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్, స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలు, ఎడ్యుకేషన్ సపోర్ట్ కార్యక్రమాలకు పురస్కారాలు దక్కాయి. వ్యక్తిగత విభాగంలో ఉత్తమ మాజీ జోన్ ఉపాధ్యక్షుడిగా జేసీఐ ఇందూరు అధ్యక్షుడు విజయానంద్ కు అవార్డు దక్కింది. జోన్ అధ్యక్షుడు గోవింద్ కంకానీ, జోన్ డైరెక్టర్లు శ్రేయ దీక్షిత్, రుబిన మదానీ, గుండా నికేలు, జోన్ అధికారులు సుచిత్ర కతూరి, బంగార్రాజు, నల్లాపురం రాజు, గుంటి సంతోష్ జేసీఐ ఇందూరు ప్రతినిధులకు అందజేశారు. జోన్ కో-ఆర్డినేటర్ నయన్, మాజీ అధ్యక్షుడు విజయానంద్, లావణ్య, నిపున్ పాల్గొన్నారు.

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడికి సన్మానం



హుస్సేన్‌నాయక్‌ను సన్మానిస్తున్న ఎస్సీ, ఎస్టీ యూనియన్ నాయకులు



హుస్సేన్‌నాయక్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను తెలంగాణ యూనివర్సిటీ ఎస్సీ, ఎస్టీ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఇందల్వాయి మండలంలోని ఏకలవ్య మోడల్ స్కూల్‌ని జాటోత్ హుస్సేన్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన తెయూ ఎస్సీ, ఎస్టీ యూనియన్ నాయకులు తమ సమస్యలను విన్నవించారు. త్వరలోనే యూనివర్సిటీని సందర్శిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం యూనియన్ నాయకులు హుస్సేన్ నాయక్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెయూ ఎస్సీ, ఎస్టీ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సిరికొండ: జిల్లా పర్యటనకు వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్‌నాయక్‌ను బీజేపీ గిరిజన మోర్చా నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు మహేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళాలు

సిరికొండ: మండలంలోని న్యావనందిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పలువురు పూర్వ విద్యార్థులు విరాళాలు అందించారు. మామిడికింది శ్యామ్ రూ. 27 వేల విలువ చేసే క్రీడా దుస్తులు, అన్నారం వేణు రూ. 15 వేల విలువ చేసే ఫ్యాన్స్, మామిడికింది మహిపాల్, పిట్ల రాజేందర్, ఉమ్మాజీ నరేశ్, మంగళి మోహన్‌లు చేరో రూ. పది వేలు, మందం రాజేశ్వర్, అన్నారం రాజేశ్వర్, శ్రీమర్ల గోవర్ధన్‌లు చెరో రూ. ఐదు వేలు, పెద్ద భోజన్న, రాజుల గంగాధర్, సుధాకర్ రూ. రెండు వేల చొప్పున వితరణ చేశారు. ఈ విరాళాలతో పాఠశాల వేదికపై రేకుల షెడ్డు నిర్మాణం, ఇతర పనులు చేపట్టనున్నట్లు మహిపాల్ తెలిపారు.

పాఠశాల అభివృద్ధికి విరాళాలు

సిరికొండ: మండలంలోని న్యావనందిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పలువురు పూర్వ విద్యార్థులు విరాళాలు అందించారు. మామిడికింది శ్యామ్ రూ. 27 వేల విలువ చేసే క్రీడా దుస్తులు, అన్నారం వేణు రూ. 15 వేల విలువ చేసే ఫ్యాన్స్, మామిడికింది మహిపాల్, పిట్ల రాజేందర్, ఉమ్మాజీ నరేశ్, మంగళి మోహన్‌లు చేరో రూ. పది వేలు, మందం రాజేశ్వర్, అన్నారం రాజేశ్వర్, శ్రీమర్ల గోవర్ధన్‌లు చెరో రూ. ఐదు వేలు, పెద్ద భోజన్న, రాజుల గంగాధర్, సుధాకర్ రూ. రెండు వేల చొప్పున వితరణ చేశారు. ఈ విరాళాలతో పాఠశాల వేదికపై రేకుల షెడ్డు నిర్మాణం, ఇతర పనులు చేపట్టనున్నట్లు మహిపాల్ తెలిపారు.

చెరువులో చేపపిల్లల విడుదల

బోధన్: పట్టణ కేంద్రంలోని పాండు చెరువు, చెక్కి చెరువుల్లో బుధవారం ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్న చేప పిల్లలను స్థానిక తహసీల్దార్ విఠల్, ఏవో సంతోష్, మత్స్యశాఖ అధికారులు విడుదల చేశారు. మత్స్యకారుల ఆర్థిక స్వాలంబన కోసం ప్రభుత్వం అందిస్తున్న వందశాతం సబ్సిడీ చేపల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు సూచించారు. వివిధ రకాల చేపపిల్లలను చెరువుల్లో వదిలారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వరుణ్, మత్స్య సహకార సంఘం పట్టణ అధ్యక్షుడు కోట అబ్బయ్య, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు వినతి



సిరికొండ: సంఘం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని గడ్కోల్ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి విన్నవించారు. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యేను బుధవారం కలిసి సంఘం సమస్యలను వివరించారు. నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యేను సభ్యులు ఘనంగా సన్మానించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్కోల్ భాస్కర్‌రెడ్డి, సంఘం సభ్యులు రాములు, లింబాద్రి, ఈశ్వర్, రమేష్, రాజేశ్వర్, రాజబాబు, బాలరాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి



సిరికొండ: ఆర్‌అండ్‌బీ చీఫ్ ఇంజినీర్ మోహన్ నాయక్‌ను సిరికొండ లొంక ఆలయ కమిటీ సభ్యులు హైదరాబాద్‌లో బుధవారం కలిశారు. లొంక క్షేత్రానికి వెళ్లే మార్గంలో వాగులపై వంతెనల నిర్మాణానికి రూ. మూడు కోట్ల నిధులు మంజూరు చేసినందుకు సీఈని సన్మానించారు. దొండ్ల వాగుపై శిథిలావస్థకు చేరిన వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సీఈకి విన్నవించారు. మార్చి లోపు నూతన వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు బడాల సంతోష్, కనగందుల గోపి, అవదూత గంగాధర్, దాసరి మారుతి, బోయిడి ప్రకాశ్ పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం



సుభాష్‌నగర్: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అంతరెడ్డి రాజారెడ్డిని కాంగ్రెస్ నాయకుడు ఈగ గంగారెడ్డి బుధవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నాయకులు కిష్టారెడ్డి, బోడ మహేందర్ ఉన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ పైస స్వామి

నిజామాబాద్ రూరల్: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ముత్తకుంట పీఏసీఎస్ చైర్మన్ పైస స్వామి సూచించారు. ముత్తకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు, సీఈవో నంబుద్రీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

జక్రాన్‌పల్లి: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు. జక్రాన్‌పల్లి మండలంలోని మునిపల్లిలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ బాలికల డిగ్రీ కళాశాలలో జిల్లాస్థాయి క్రీడా పోటీలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని స్థాపించిందని అన్నారు. అంతేగాక విద్యా వ్యవస్థలో మార్పులు చేపట్టేందుకు నియోజకవర్గానికి ఓ ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో అన్ని వర్గాల విద్యార్థులకు వసతితో పాటు మెరుగైన విద్యను అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌సీవో సత్యనాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శేఖర్ గౌడ్, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, మాజీ ఎంపీపీలు అనంత్‌రెడ్డి, రాజన్న, మునిపల్లి మాజీ సర్పంచ్ సాయారెడ్డి, నాయకులు చిన్నారెడ్డి, నర్సారెడ్డి, అర్గుల్ నర్సయ్య, వినోద్, లక్ష్మణ్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న పోశెట్టి

నిజామాబాద్‌అర్బన్: మాదిగల ధర్మయుద్ధ జిల్లా మహాసభను ఈనెల 28న కామారెడ్డిలో నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సరికెల పోశెట్టి మాదిగ పేర్కొన్నారు. నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు 30 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరుగని పోరాటం జరుగుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 25 నుంచి 30 వరకు మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి జిల్లా మహాసభలు, నవంబర్ 4 నుంచి 14 వరకు తెలంగాణ వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లోని మండల కేంద్రాల్లో మాదిగల ధర్మ యుద్ధ దీక్షలు, నవంబర్ 16న దండోరా ధర్మ యుద్ధ రథయాత్ర కోదాడ నుంచి ప్రారంభిస్తామని పేర్కొన్నారు. డిసెంబర్ 21న చలో హైదరాబాద్ మాదిగల ధర్మ యుద్ధ మహా ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను రాష్ట్రంలో అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి వైఖరిని నిరసిస్తూ ఈ నెల 28న మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి జిల్లా మహాసభను నిర్వహిస్తున్న పేర్కొన్నారు. మహాసభను రెండు జిల్లాల మాదిగలు విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ప్రవీణ్, యాదశ్రీ రాములు, ఆకారం రమేశ్, పెద్దగారి మహేశ్, సాంపూర్ పాచ్చిరాం, యమున, పద్మ, సత్యక్క, మాదారపు రాములు, హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అశ్రద్ధ పనికిరాదు



సమావేశంలో మాట్లాడుతున్న అంకం భానుప్రియ

నిజామాబాద్‌నాగారం: ఆరోగ్యంపై అశ్రద్ధ పనికిరాదని, అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు అంకం భానుప్రియ సూచించారు. నిజామాబాద్ నగరంలోని పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలను రక్తహీనత సమస్య వేధిస్తుందని, పౌష్టికాహారం తీసుకుంటే ఈ సమస్యను పరిష్కారమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థినుల సందేహాలకు డాక్టర్ భానుప్రియ నివృత్తి చేశారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి నరేశ్, లయన్స్ జోన్ చైర్మన్ జిల్కర్ విజయానంద్, ఉపాధ్యక్షుడు పోలాస సత్యనారాయణ, కార్యదర్శి రవీంద్రనాథ్ గుప్త, కోశాధికారి రాఘవేంద్ర బాబు, మాజీ అధ్యక్షుడు గంగాదాస్, పాలిటెక్నిక్ కళాశాల అలుమ్ని అధ్యక్షుడు బాల్ నర్సయ్య, లెక్చరర్ భారతి పాల్గొన్నారు.

నవజాత శిశువుల్లో పోషణ లోపాన్ని అరికట్టాలి



ధర్పల్లి: నవజాత శిశువుల్లో పోషణ లోపాన్ని అరికట్టాలని సీడీపీవో స్వర్ణలత సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సప్లమెంటరీ ఫీడింగ్ కార్యక్రమంపై అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. పోషకాహారం లోపించిన చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ భూలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు బుజ్జి, సరిత, ఐటీ కో-ఆర్డినేటర్ ప్రకాశ్, ప్రాజెక్టు పోషణ అభియాన్ కో-ఆర్డినేటర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సడ్	200
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,700	వెండి(కిలో)	1,03,000
22 క్యారెట్స్	75,387		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	32	50	గాజరుగడ్డ	50	80
బెండకాయ	35	50	పచ్చిమిర్చి	60	90
బీరకాయ	40	70	దోసకాయ	30	50
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	80	120	గోబిగడ్డ	30	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	60	90
వంకాయ	40	60	బీట్‌రూట్	35	60
పాలకూర	50	80	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	విశ్వం (తెలుగు) - 10.20, 1.20, 4.20 10.30, దేవర పార్ట్-1 (తెలుగు)- 7.25
స్క్రీన్-2	జనక అయితే గనక-1.30,7.35 మిస్టర్ పర్‌ఫెక్ట్(తెలుగు)-4.30 వేట్టయన్(తెలుగు)-10.30
స్క్రీన్-3	వేట్టయన్ - 10.30 4.35 మిస్టర్ పర్‌ఫెక్ట్ (తెలుగు)-1.40 వెనమ్ ది(తెలుగు3డీ)-7.40 వెనమ్ ది (ఇంగ్లీష్ 3డీ)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	వేట్టయన్(తెలుగు)- 12.20 దేవర పార్ట్-1(తెలుగు)- 3.50 వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్ (3డీ ఇంగ్లీష్)-7.25 10.00
స్క్రీన్-2	విశ్వం(తెలుగు)-12.45,6.30 ది వైల్డ్ రోబోట్(3డీ ఇంగ్లీష్)-4.00 జనక అయితే గనక(తెలుగు)-9.45
స్క్రీన్-3	జిగ్రా(హిందీ)-11.50,6.40 వేట్టయన్(తెలుగు)-3.10 వికీ విద్యా క ఓ వాలా వీడియో (హిందీ)-10.00
స్క్రీన్-4	దేవర పార్ట్-1(తెలుగు)-12.30,7.05 జనక అయితే గనక (తెలుగు)-4.05, 10.40
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	జనక అయితే గనక (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	వేట్టయన్(తెలుగు)

క్లుప్తంగా

బాధిత కుటుంబాలకు పరామర్శ



డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్‌లో పలు బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్సీ వి గంగాధర్‌గౌడ్ బుధవారం పరామర్శించారు. ఇటీవల డెంగీతో మృతి చెందిన ఓంకార్ కుటుంబాన్ని, డయాలసిస్‌తో బాధపడుతున్న మాజీ ఎంపీటీసీ భూమయ్యను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని, సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఆయన వెంట నాయకులు పద్మారావు, సాయన్న, గంగాధర్, తిరుపతి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సంతకాల సేకరణ



నిజామాబాద్‌అర్బన్: ఎస్ఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గిరిరాజ్ కళాశాలలో విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల యూనిట్ సెక్రెటరీ చక్రి మాట్లాడుతూ.. గతంలో జీజీ కళాశాలకు బస్సు సౌకర్యం ఉండేదని ఏడాది నుంచి కళాశాలకు బస్సులను పునరుద్ధరణ చేయలేదన్నారు. బస్టాండ్ నుంచి కళాశాల వరకు రవాణా సౌకర్యాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దినేశ్, సుజిత్, నాయకులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ నాయకులు ధర్నా చౌక్‌లో బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోత్ రఘురాం మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయకపోవడంతో సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంజలి, నవీన్, కృష్ణ, టోకు, వంశీ, కుషాల్, కార్తీక్, గోదావరి, విద్యార్థులు పాల్గొన్నారు.

లయన్స్ సహారా ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన



నిజామాబాద్‌అర్బన్: లయన్స్ సహారా ఆధ్వర్యంలో బుధవారం సుభాష్‌నగర్‌లోని వెనుకబడిన తరగతుల కళాశాల విద్యార్థినుల వసతి గృహంలో డాక్టర్ బి రాజేశ్వర్ విద్యార్థినులకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులకు క్యాన్సర్ లక్షణాలు, వాటిని గుర్తించడం, తీసుకోవాల్సిన జాగ్రత్తను వివరించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఉదయసూర్యభగవాన్, అధ్యక్షుడు నరసింహారావు, కోశాధికారి ధనుంజయరెడ్డి, వసతి గృహ అధికారి అంజుమ్ పాల్గొన్నారు.

బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించాలి

కమ్మర్‌పల్లి: వయసుకు తగ్గ బరువులేని చిన్న పిల్లలను గుర్తించాలని ఐసీడీఎస్ ఏసీడీపీవో జ్ఞానేశ్వరి పేర్కొన్నారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో కమ్మర్‌పల్లి, ఏర్గట్ల మండలాల అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలకు సప్లిమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రామ్‌పై బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఏసీడీపీవో హాజరై మాట్లాడారు. పోషణ లోపం తీవ్రంగా ఉన్న పిల్లలను గుర్తించి, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ సిబ్బంది కలిసి సమన్వయంతో వారి ఎదుగుదలకు కృషి చేయాలని సూచించారు. సూపర్‌వైజర్లు గంగహంస, సరస్వతి, హెల్త్ సూపర్‌వైజర్ స్వరూప, రాంబాబు, ప్రశాంత్ పాల్గొన్నారు.

జనరేటర్‌ను తొలగించాలి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మహాలక్ష్మి కాలనీలో రోడ్డుపై ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్, జనరేటర్‌ను తొలగించాలని కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ రాజుకు, విద్యుత్ శాఖ డీఈ నాగేశ్వర్‌రావు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో కాలనీవాసులు రఫీయొద్దీన్, తిరుపతి, సత్యం తదితరులు పాల్గొన్నారు.